క్లుప్తంగా

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన



రికార్డులు పరిశీలిస్తున్న సర్పంచ్ అశోక్‌గౌడ్

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని అంతారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సర్పంచ్ అశోక్‌గౌడ్ శుక్రవారం సందర్శించి, రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లల హాజరు వివరాలను ప్రతీ రోజు రికార్డులో నమోదు చేయాలన్నారు. బలహీనంగా ఉన్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. మహిళలకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని అంగన్‌వాడీ టీచర్ లక్ష్మికి సూచించారు.

ముగ్గుల పోటీలు



బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్‌లో సర్పంచ్ సుప్రజా భాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలకు ఎంపీపీ స్వప్న, తహసీల్దార్ కృష్ణ, ఆర్ఐ సాయిశ్రీకాంత్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వీరప్ప, నాయకులు సల్లావుద్దీన్, గోవిందచారి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.
రామాయంపేట(మెదక్): సంక్రాంతి పండగను పురస్కరించుకొని రామాయంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులకు శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. త్వరలో విజేతలకు బహుమతులు పంపిణీ చేస్తామని ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. అధ్యాపకులు శ్రీదేవి, మంగ, మల్లేశం, బాలప్రకాశ్, బాబూరావు, శ్రీనివాస్, శ్రీనివాసచారి, మస్తాన్, శ్రీశైలం, బాలాగౌడ్, స్వామి, నర్సింలుగౌడ్, సురేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

కుంట కట్ట పునరుద్ధరణ



కట్టను పునరుద్ధరిస్తున్న అధికారులు

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన భూములను కొనుగోలు చేసిన రియల్టర్ తన భూములకు దారి కోసం తాద్వాయి కుంట కట్టను తొలగించారు. దీంతో అధికారులు స్పందించారు. శుక్రవారం నార్సింగి తహసీల్దార్ షేక్ కరీం, ఇరిగేషన్ ఏఈ సందీప్‌రెడ్డి, ఏఎస్ఐ శంకర్ తాద్వాయి కుంట కట్టను ధ్వంసం చేసిన స్థలం పరిశీలించి పంచనామా నిర్వహించారు. కుంటకు సమీపంలోని తన భూముల్లో పనులు నిర్వహిస్తున్న రియల్టర్ జేసీబీలను పిలిపించి కట్టను పునరుద్ధరించారు. రైతులను అడిగి వివరాలు నమోదు చేసుకున్న అధికారులు తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అక్రమంగా కుంట కట్టను ధ్వంసం చేసిన రియల్టర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని బాల్‌రాజ్‌గౌడ్, రైతులు కోరారు.

క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట గ్రామంలో శుక్రవారం గ్రామస్థాయి ప్రీమియర్ లీగ్ మూడో సీజన్ క్రికెట్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. క్రికెట్ పోటీలను గ్రామానికి చెందిన వివిధ వర్గాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వాణిజ్య వర్గాలకు చెందిన ప్రముఖులు హాజరై టాస్ వేసి ప్రారంభించారు. మొత్తం గ్రామస్థాయి నుంచి జూనియర్ విభాగంలో 10 జట్లు, సీనియర్ భాగంలో 4 జట్లు పోటీ పడుతున్నాయి.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



శబరిమలకు వెళ్తున్న స్వాములు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని కొంతన్‌పల్లి గ్రామంలో శుక్రవారం అయ్యప్ప స్వామి పడిపూజను కనుల పండువగా నిర్వహించారు. అయ్యప్ప మాలధారులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఇరుముడి పూజ చేసి శబరిమలకు వెళ్లారు.
కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట నుంచి అయ్యప్ప స్వాములు శబరిమలకు తరలి వెళ్లారు.

పండగ పూట పస్తులే..

- జీతాల కోసం ఎస్ఎస్ఏ ఉద్యోగులు ఎదురు చూపులు
- జిల్లాలో 526 మంది
- కొత్త ప్రభుత్వంపై కోటి ఆశలు



బడిబయటి పిల్లల కోసం సర్వే చేస్తున్న సీఆర్‌పీ

రేగోడ్(మెదక్): ప్రతీ ఒక్కరూ చదువుకోవాలన్న సదుద్దేశ్యంతో పని చేస్తున్న సర్వశిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగులకు జీతాలు రాక పండగ పూట అవస్థలు తప్పడం లేదు. ఇటీవల ఎన్నికల సమయంలో ఒక నెల వేతనం రాకపోగా.. ఎన్నికలు పూర్తయి నెల గడుస్తున్నా.. వేతనాలు రావడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలు పరిష్కరిస్తారని కొత్త ప్రభుత్వంపై కోటి ఆశలు పెట్టుకున్నారు.
మెదక్ జిల్లాలో.. సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు 526 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. సీఆర్‌పీలు 68 మంది, ఎంఐఎస్‌లు 16, పీటీఐలు 84, సీసీఓలు 18, కేజీబీవీ ఉద్యోగులు 310, యూఆర్ఎస్‌లు 8, డీపీఓలో 6, స్కావేంజర్‌లు 16 మంది ఉన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు సమాన వేతనం అందించాలని.. తమను క్రమబద్ధీకరించాలనే డిమాండ్లతో గత సంవత్సరం సెప్టెంబర్‌లో సుమారు ఇరవై రోజుల పాటు సమ్మె చేసినా.. గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయులు కొరత ఉన్న పాఠశాలల్లో తాము వెళ్లి బోధించామని చెప్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్నా.. తమకు ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. తాము అధికారంలోకి వస్తే ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేసి.. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు.

వేతనాలు ఇవ్వాలి



ప్రభుత్వ ఉద్యోగులతో పాటు సమానంగా పని చేస్తున్నాం. అయినా రెండు నెలల నుంచి వేతనాలు రాలేదు. వేతనాలు రాకపోవడం వలన కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది. వేతనాలు వెంటనే మంజూరు చేసి ఆదుకోవాలి.

– రవి, సీఆర్‌పీ రేగోడ్

ఆర్థిక ఇబ్బందులు



ప్రతీ నెల 5 లోపు వేతనాలు ఇవ్వాలి. సమయానికి వేతనాలు ఇవ్వకపోవడంతో ఆర్థికంగా అవస్థలు తప్పడం లేదు. ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీ మేరకు వెంటనే జీతాలు ఇవ్వాలి.

– మహేశ్వరి, సీఆర్‌పీ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు

మాజీ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే



మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్‌ను సన్మానిస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్: సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును శుక్రవారం పలువురు నాయకులతో వెళ్లి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి కలిశారు. ఆమె వెంట నర్సాపూర్ మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ నయిమొద్దీన్, కౌన్సిలర్ అశోక్‌గౌడ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. కాగా ఇటీవల ఇన్‌చార్జి మున్సిపల్ చైర్మన్‌గా నయిమోద్దీన్ బాధ్యతలు తీసుకున్నందున హరీశ్‌రావు ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గంలో పార్టీ స్థితి గతులపై చర్చించినట్లు తెలిసింది.

ఇంటింటికీ శ్రీరాముడి అక్షింతలు



కొల్చారం(నర్సాపూర్): అప్పాజీపల్లిలో..



నర్సాపూర్‌లో అయోధ్య అక్షింతల పంపిణీ



కొడిపల్లి(నర్సాపూర్): రాయిలాపూర్‌లో ..

నర్సాపూర్: మున్సిపాలిటీలోని ఎన్జీఓస్ కాలనీలో శుక్రవారం అయోధ్య అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెండో వార్డు కౌన్సిలర్ లత, పలువురు ప్రతినిధులు ఉన్నారు.
కొల్చారం(నర్సాపూర్): మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో అయోధ్య అక్షింతలను ఇంటింటికీ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మంజుల, సర్పంచ్ వీరారెడ్డి, వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు.
అల్లాదుర్గం(మెదక్): మండల కేంద్రంలో అయోధ్య శ్రీరాముని అక్షంతలు ఇంటింటికీ అందజేశారు.
నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శ్రీరామ జన్మభూమి అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను శ్రీరామ కమిటీ సభ్యులు ఇంటింటికీ తిరిగి అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీరామ కమిటీ సభ్యులు, ఉప సర్పంచ్ జ్యోతి, రాములు, ఏల్లం యాదవ్, స్వామి గౌడ్, అజయ్, నగేశ్, నాతి రమేశ్, మంగలి నర్సింలు, రాజు యాదవ్, జీవన్‌గౌడ్, శ్రీకాంత్ గౌడ్, హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.



అల్లాదుర్గంలో..

విద్యార్థులు కష్టపడితేనే బంగారు భవిష్యత్తు



సాంస్కృతిక ప్రదర్శనలో విద్యార్థులు

పెద్దశంకరంపేట(మెదక్): విద్యార్థులు కష్టపడితేనే బంగారు భవిష్యత్ లభిస్తుందని ఎంపీపీ శ్రీనివాస్, తహసీల్దార్ గ్రేసిబాయ్, ప్రిన్సిపాల్ అవనీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షలు అంటే భయం పడొద్దని, బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. సర్పంచ్ సత్యనారాయణ, ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్, లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన



మాట్లాడుతున్న అధికారి

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. గోమారం, తిమ్మాపూర్ తదితర గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పీఎం జీవనజ్యోతి, సురక్ష బీమా, వ్యవసాయ సాగులో అగ్రిగోన్ పిచికారీ, ఆయుష్మాన్ భారత్ పథకాలను వివరించారు. కార్యక్రమంలో సంకల్ప యాత్ర మండల ఇన్‌చార్జి అశోక్, వివిధ శాఖల సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

మెదక్ కలెక్టరేట్: టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ఆవిష్కరించారు. గురువారం రాత్రి మెదక్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేను టీఎస్‌యూటీఎఫ్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని, అదేవిధంగా ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మారావు, ఉపాధ్యక్షులు కవిత, అజయ్ కుమార్, కోశాధికారి రవీందర్‌రెడ్డి, కార్యదర్శులు సుధాకర్, భీమ్లా నాయక్, పోచయ్య, యేసయ్య, భూషణం, శీతల్ సింగ్, గణేశ్, ప్రభాకర్, బాబు, ఫయాజుద్దీన్, షాకిర్ అలీ, మనీరామ్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్

చేగుంట(తూప్రాన్): మండలంలోని మక్కరాజీపేటలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఎంపీపీ శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజంగా భావించాలని తెలిపారు. ఓడినవారు కుంగి పోకుండా మరో పోటీలో గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మక్కరాజీపేటలో కబడ్డీ పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు విశ్వేశ్వర్‌రావు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

తైబంధు ప్రకారమే నీరు అందించండి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రం వెల్దుర్తిలోని దేవతల చెరువు కింద తైబంధు నిర్వహించిన ప్రకారమే పంటపొలాలకు సాగునీరు అందించాలని ఆయకట్టు రైతులు శుక్రవారం తహసీల్దార్ తులసీరాం, ఇరిగేషన్ ఏఈ కవితకు వినతిపత్రం అందజేశారు. తైబంధుకు విరుద్ధంగా ఎగువ ప్రాంతంలో ఉన్న రైతులు చెరువునీటిని అక్రమంగా వాడుకోవడం వల్ల దిగువ ప్రాంతానికి నీరు రావడంలేదని వాపోయారు. దీంతో స్పందించిన గిర్దవర్ జయభారత్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఈ కవిత చెరువు కాల్వలు పరిశీలించి, అక్రమంగా నీటిని వాడుతున్న పొలాలకు నీటిని నిలిపివేశారు. నిబంధనలకు విరుద్ధంగా మోటార్లు బిగించి, నీటిని వాడినట్లయితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

వివేకానంద అడుగుజాడలో నడవాలి



నర్సాపూర్‌లో..

జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల్లో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని యువజన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. భారతదేశ ఖ్యాతిని, సంస్కృతీ సంప్రదాయాలను వివేకానంద ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. యువత వివేకానందను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.



రామాయంపేటలో వివేకానంద విగ్రహానికి పూల మాల వేస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్



శివ్వంపేట(నర్సాపూర్): గూడూర్‌లో..



చిలప్‌చెడ్(నర్సాపూర్): జగ్గంపేటలో..

సంక్షిప్త వార్తలు

◆ బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



రామాయంపేట(మెదక్): ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో గాయపడి మంచానికే పరిమితమైన రామాయంపేట పట్టణానికి చెందిన దేవుని సతీశ్ కుటుంబానికి శుక్రవారం రెడ్‌క్రాస్ సొసైటీ ఆర్థిక సాయం అందజేసింది. సొసైటీ జిల్లా చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు బాధితుడి ఇంటికి వెళ్లి రూ. 13 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, కార్యదర్శి సుభాశ్ చంద్రబోస్, కోశాధికారి శ్రీనివాసశర్మ, సభ్యులు దేమె యాదగిరి, హన్మకొండ శ్రీకాంత్‌శర్మ, శ్రీశైలం, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

◆ అందరు ఓటరు నమోదు చేసుకోండి

టేక్మాల్(మెదక్): 18 ఏళ్లునిండిన ప్రతీ ఒక్కరు ఓటరు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ కృష్ణ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన టేక్మాల్ గాంధీభవన్‌లో ఓటరు నమోదుపై గ్రామసభ నిర్వహించారు. అనంతరం టేక్మాల్ ఉన్నత పాఠశాలలో మానవహారం నిర్వహించారు. ఎంపీపీ స్వప్న, ఎంపీటీసీ వాణి, సర్పంచ్ సుప్రజా, మండల కోఆప్షన్ సభ్యులు మజహర్, ఆర్ఐ సాయి శ్రీకాంత్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు భక్తుల వీరప్ప, నాయకులు పాల్గొన్నారు.

◆ ఉత్సాహంగా 5 కే రన్



నర్సాపూర్: చదువుతో పాటు క్రీడలు అవసరమని ఏఎస్ఐ కృష్ణ అన్నారు. శుక్రవారం జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని గిరిదీపం హై స్కూల్‌లో చేపట్టిన 5 కే రన్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీన్‌రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ కవిత, కౌన్సిలర్ బుచ్చేష్‌యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రమేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

◆ తహసీల్దార్‌ను కలిసిన ఎంపీటీసీలు

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట తహసీల్దార్ మన్నన్‌ను మండలంలోని ఎంపీటీసీలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శివకుమార్, ఎంపీటీసీ ప్రసాద్‌గౌడ్, మున్నా ఉన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు.

◆ యువత సన్మార్గంలో ముందుకు వెళ్లాలి

తూప్రాన్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా నూతనంగా వివేకానంద కాలనీ వాసులు శుక్రవారం వివేకానందుడి విగ్రహం ఏర్పాటు చేశారు. విగ్రహ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వంటేరు ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత సన్మార్గంలో ముందుకు వెళ్లాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ శ్రీనివాస్, శివ్వంపేట ఎంపీపీ హరికృష్ణ, నాయకులు శ్రీనివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.



యువత పాత్ర కీలకం



జ్ఞాపికలతో విద్యార్థులు

నర్సాపూర్: దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని బీవీ రాజు ఇంజనీరింగు కాలేజీ ప్రిన్సిపాల్ సంజయ్‌దూబె చెప్పారు. నెహ్రూ యువ కేంద్ర, ఇంజనీరింగు కాలేజీ ఆధ్వర్యంలో శుక్రవారం కాలేజీలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు ప్రారంభించారు. అందులో భాగంగా స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం నిర్వహించారు. కాలేజీ ప్రిన్సిపాల్ మాట్లాడారు. జిల్లా స్థాయి ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన వారికి సర్టిఫికెట్ మెమోంటో అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు రాజు, ప్రమోద్, ప్రొఫెసర్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

కాలేజీలో సంక్రాంతి సంబరాలు



సంక్రాంతి సంబరాల్లో విద్యార్థులు

తూప్రాన్: పట్టణంలోని గీతా కాలేజీలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగాణంలో విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ రాజు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.